## బీఆర్ఎస్ ద్వారానే అన్నివర్గాల సంక్షేమం

- ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి



పేట పట్టణంలో ప్రచారం చేస్తున్న స్వాతిరెడ్డి

నారాయణపేట, నవంబర్ 26: బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 7వ వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. గడపగడపకు, దుకాణాల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేనట్టిన సంక్షేమ కార్యక్రమాలు, మ్యానిఫెస్టోను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈసారి బీఆర్ఎస్ ను గెలిపిస్తే మరిన్ని పథకాలు అందుతాయన్నారు. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న కల్లబొల్లి మాటల పట్ల ఓటర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడిచిన తొమ్మిదేండ్లలో పట్టణం ఎంతగానో అభివృది, ప్రగతి సాధిం చిందన్నారు. పట్టణం మరింతగా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా రాజేందర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శిరీష, రఘు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

మరికల్, నవంబర్ 26: తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్‌ల సంక్షేమాకి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయంలో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మత్స్యకారుల సక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. పేట ఎమ్మెల్యేగా ఎస్.రాజేందర్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ముదిరాజ్‌ల గురించి అలోచించిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. ఇతర పార్టీలు ఏనాడు ముదిరాజ్‌ల గురించి అలోచించలేదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎస్.ఆర్.రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యాక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు నారాయణ, నాయకులు శ్రీనివాసులు, రాములు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, రాము, మోగులయ్యా, జే.శ్రీనివాసులు, రాజేందర్, నర్సింహులు, కుర్మన్న, బీఆర్ఎస్ నాయకులు సంపత్ కుమార్, హన్మిరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, కొండారెడ్డి, రామస్వామి, ఎల్.రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సర్కారుతోనే సంక్షేమం

- ఎమ్మెల్యే చిట్టెం తనయుడు చాణక్యరెడ్డి



మక్తల్ మండలంలో ప్రచారం చేస్తున్న చిట్టెం చాణక్యరెడ్డి

మక్తల్ టౌన్, నవంబర్ 26: బీఆర్ఎస్ సర్కార్‌తోనే సంక్షేమ పథకాలు పదిలంగా ఉంటాయని బీఆర్ఎస్ నాయకుడు, ఎమ్మెల్యే చిట్టెం తనయుడు చిట్టెం చాణక్యరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మక్తల్ మండలం గుడిగండ్ల , కాచువార్ గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి గడప గడపకు తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. మక్తల్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అంది ప్రజలు ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో నిరంతరం పరితపిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఎవరో ఓ నాయకుడు కులం పేరు చెప్పుకొని నియోజకవర్గ ప్రజలను మభ్య పెట్టేందుకు వస్తున్నారని అలాంటి నాయకులను నమ్మి మోసపోతే ప్రభుత్వం నుంచి అం దాల్సిన పథకాలన్నీ ఆగిపోతాయన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి మక్తల్ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, హనుమంతు పూజారి, కుర్మయ్య, విష్ణు వర్ధన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మొగలప్పగౌడ్, ఆంజనేయులు యాదవ్, చిన్న బాల రాజు గౌడ్ , హరిజన అంజప్ప, హరిజన కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలపాలే..

- సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండాలి
- రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు చిట్టెం సుచరితా రెడ్డి



కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధులకు వివరిస్తున్న చిట్టెం సుచరితా రెడ్డి

మక్తల్ టౌన్/ అర్బన్, నవంబర్ 26: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఆపార్టీకి ఓటేస్తే కష్టాలు తప్పవని రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సతీమణి చిట్టెం సుచరిత రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆమె మక్తల్ పట్టణంలోని 9వ, 12, 13, 14, 15 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో మహిళలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డి సీఎం సహకారంతో మక్తల్‌ను మున్సిపాలిటీగా మార్చడంతో పాటు పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశారన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్క రూ కారు గుర్తుపై ఓటు వేసి, వేయించి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజ యం అందిం చాలని ఓటర్లను కోరా రు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మోగులప్ప, ఇర్ఫాన్ సుల్తానా, అన్వ ర్ హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు శివారెడ్డి, లలితాముదిరాజ్, వనకారి రాజు, బాల్చెట్టి రాజు, మన్నాన్, సాదిక్, రాధిక, అభిగౌడ్, బండారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు

మక్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలం నేరడుగం గ్రామానికి చెందిన వివిధ పార్టీల్లోని యువకులు సర్పంచ్ అశోక్ గౌడ్, ఎంపీటీసీ ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం చిట్టెం సుచరితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మె ల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సంకల్పంతో యువకులంతా బీఆర్ఎస్ లో చేరడం ఆనందంగా ఉందన్నా రు. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేసి మన నాయకుడిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మక్తల్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేసి సీఎం కేసీఆర్‌కు మక్తల్ అసెంబ్లీ స్థానాన్ని కానుకగా అందిద్దామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మాజీ సర్పంచ్ హుసేన్, నాయకులు జయానంద్‌రెడ్డి, ముష్టి కాలప్ప, జమీల్, ఖాజన్‌గౌడ్, డబ్బా హనుమంతు, శంకర్ గౌడ్, ఈశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల దౌర్జన్యం


### బీఆర్ఎస్ నేతలపై హస్తం పార్టీ నాయకుల దాడి
### రెండు కార్లు ధ్వంసం : ఇద్దరికి గాయాలు
### తిరుపతిరెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు



దాడిలో ధ్వసంమైన కారు

కోస్గి, నవంబర్ 26 : కోస్గి మండలంలో రోజురోజుకూ కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యం పెరుగుతున్నది. శనివారం రాత్రి నారాయణపేట జిల్లా కోస్గి మండలంలో ఫామ్‌హౌజ్‌లో ఉన్న బీఆర్ఎస్ నేతలపై రేవంత్‌రెడ్డి అనుచరులు దాడికి పాల్పడ్డారు. పోలీసుల జోక్యంతో గొడవ సద్దుమణిగింది. బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియోద్దీన్ హైదరాబాద్ వెళ్తుండగా.. ఆయన కార్లను కాంగ్రెస్ నాయకులు కోస్గి నుంచి వెంబడించి దాడికి పాల్పడారు. బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గేటు సమీపంలో కారులో వెళ్తున్న వారిని రోడ్డుకు అడ్డంగా రాళ్లను పెట్టి తిరుపతిరెడ్డి అనుచరులు కర్రలతో దాడికి పాల్పడారు. ఇందులో పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలకు గాయలయ్యాయి. రెండు కార్లను ధ్వంసం చేశారు. ఈ ఘటనపై పరిగి పోలీస్‌స్టేషన్‌లో బాబా ఫసియోద్దీన్ ఫిర్యాదు చేశారు. రేవంత్‌రెడ్డి ఓటమి భయంతోనే కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని ఫిసియోద్దీన్ తెలిపారు. అలాగే కోస్గి ఫామ్‌హౌజ్‌లో ఉన్న బీఆర్ఎస్ నాయకుడు, జీఎస్ స్టేట్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డిని కాంగ్రెస్‌లో చేరాలని తిరుపతిరెడ్డి ఆయన అనుచరులతో కలిసి కత్తితో బెదిరించాడని ఫిర్యాదు చేశారు.

## గులాబీ శ్రేణుల విస్తృత ప్రచారం



పేట పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణపేట టౌన్, నవంబర్ 26: పట్టణంలోని 2, 7, 8, 9, 12, 13, 14, 15, 18 తదితర వార్డులలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఇంటింటి ప్రచారం విస్తృతంగా కొనసాగింది. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, పట్టణంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రాజేందర్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనసూయ, కౌన్సిలర్లు అనిత, గురులింగం, సీనియర్ నాయకులు శివరాంరెడ్డి, వెంకట్రాములు, కార్తీక్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక

మరికల్ , నవంబర్ 26: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మండలంలోని పస్పుల గ్రామం బీజేపీకి చెందిన యుగేందర్‌గౌడ్,చేన్నయ్యా,రాజేందర్‌గౌడ్ లతో పాటు 20 మంది బీఆర్ఎస్ లలో నారాయణ పేట జడ్పీ వైస చైర్‌పర్సన్ గౌని సురేఖ రెడ్డి సమక్షంలో ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి ,తిమ్మన్న గౌడ్, నగేశ్‌గౌడ్ల అద్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భాంగాఅమే మాట్లాడుతూ పార్టీలో చేరిన యువకులు ఎన్నికల వరకు సైనికుల్లా పోరాడి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చెయ్యాలని అన్నారు. ఈకార్యాక్రమంలో తీలేరు సింగల్‌విండో చైర్మెన్ రాజేందర్ గౌడ్, బీఆర్ఎస్ సీనియార్ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, హన్మిరెడ్డిసంపత్‌కుమార్,రామస్వామి ,ఎల్.రాములు తదితరులు పాల్గొన్నారు.